విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

కోనరావుపేట, డిసెంబర్ 21 : మండలంలోని నిజామాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అక్షయ, నవ్యశ్రీ, శిరీష, శివాని, శ్రీవర్ష, కల్యాణి, హాసిని, హరిణి అనే విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలో రాణించి హైదరాబాద్‌లో జరిగే బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు డీవైఎస్‌వో రాందాస్ నాయక్ శనివారం తెలిపారు. ఈ మేరకు విద్యార్థులు డిసెంబర్ 27 నుంచి జనవరి 2 వరకు నిర్వహించనున్న పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు షా బుద్దీన్, పీఈటీ అజయ్‌కుమార్, గ్రామస్తులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు అనూష

కోనరావుపేట, డిసెంబర్ 21 : జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో కోనరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అనూష అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు అడెపు రాజేశం తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరిలో 22 నుంచి 25 వరకు నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. ఇక్కడ పీఈటీ అనూష తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోగా రజిత బాధ్యతల స్వీకరణ

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 21: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ రజితను నియమించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి(ఏ ఫ్ఏసీ)గా ఉన్న డాక్టర్ వసంత రావు స్థానంలో డాక్టర్ రజిత ఈ మేరకు.. శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అపోలో రీచ్ సమీపంలోని ఒక ప్రైవేట్ గర్ల్స్ అండ్ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్లో ఉండి పనిచేయుటకు మహిళా వర్కర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సెల్: 85000 86969, 84640 52969.
NTK-000
PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

సర్వేను పారదర్శంకంగా పూర్తి చేయాలి

కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ముస్తాబాద్ : పోతుగల్‌లో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ముస్తాబాద్, డిసెంబర్ 21 : ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్దేశిత సమయంలో పారదర్శకంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను, కార్యదర్శులను ఆదేశించారు. మండల కేంద్రంతో పాటు పోతుగల్ గ్రామంలో సంబంధిత అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న ఇందరమ్మ ఇండ్ల సర్వేను శనివారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా గ్రామాల్లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం లక్షా 7 వేల 398 దరఖాస్తులు వచ్చాయన్నారు. సర్వే వేగవంతం చేసి, గడువుకు ముందే పూర్తి చేయాలన్నారు. సర్వేలతో ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. సమయం తక్కువ ఉన్నందున సర్వే నిర్వాహకులు ఉదయం నుంచే సర్వే ప్రారంభించి, ఈ నెల 31లోపు పూర్తి చేయాలన్నారు. అర్జిదారుల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు అధికారులు సంబంధిత గ్రామాలు సర్వేలకు వస్తున్నారని, ఆయా గ్రామాల్లో దరఖాస్తూ చేసుకున్న కొందరు లబ్ధిదారుల ఇండ్లకు కలెక్టర్ వెళ్లి వివరాలు సేకరించారు. సెల్‌ఫోన్‌లో సంబంధిత వివరాలను స్వయంగా అప్‌లోడ్ చేశారు. సర్వేకు వచ్చే అధికారులకు, సిబ్బందికి దరఖాస్తుదారులు సహకరించాలని సూచించారు. ఎంపీడీవో భీరయ్య, బాల్ రెడ్డి, రాజు, రాజు, శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గండిలచ్చపేటలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 21 : తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని శనివారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పర్యవేక్షించారు. విద్యార్థులు, చిన్నారుల సంఖ్య, తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు అధికారులు ఉన్నారు.

కలెక్టర్ తనిఖీ

సిరిసిల్ల టౌన్, నవంబర్ 21 : జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా విభాగాలు తిరిగి అధికారులు, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. మేనేజర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్, తదితరులు ఉన్నారు.

నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి: ఎస్పీ

ఎస్పీ అఖిల్ మహాజన్

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, డిసెంబర్ 21 : జిల్లాలో నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, మాట్లాడారు. నేరాల నియంత్రణకు గ్రామాల్లో, పట్టణాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్, బిట్స్ నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలో నేరాలు జరుగుతున్న తీరు, ఎక్కవ జరిగే ప్రాంతాలు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ప్రతి రోజూ సాయంత్రం గస్తీ ఏర్పాటు చేసి, ప్రజలకు ఎల్లాప్పుడు అందుబాటులో ఉండాలన్నారు. గంజాయి, పేకాట, పీడీఎస్‌రైస్, నేరాలు, అసాంఘి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, కేసులు నమోదు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరకుండా పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుటలాంటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు, సిబ్బందిని అభినందించి ప్రశంసా ప్రోత్సాహకాలు అందజేశారు. ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు, ఎస్ఐలు తదితరలున్నారు.

31 వరకు ధాన్యం అందించాలి

గంభీరావుపేట, డిసెంబర్ 21 : రైసు మిల్లర్లు గత సీజన్‌కు సంబంధించిన వేలం వేసిన ధాన్యంను గుత్తేదారులకు డిసెంబర్ 31 వరకు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ సూచించారు. మండలంలోని లింగన్నపేట, కొత్తపల్లిలో ఆయా రైసు మిల్లులను శనివారం అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. గడువులోగా రైసు మిల్లర్లు గుత్తేదారులకు పూర్తి స్థాయిలో ధాన్యం అందించాలని, లేకుంటే చట్ట రిత్యా చర్యలు తప్పవని వారు యజమానులను హెచ్చరించారు. వారితో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వసంత లక్ష్మి, సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ నవీన్‌కుమార్, తహసీల్దార్ భూపతి ఉన్నారు.

పోలీస్ స్టేషన్‌లో నిందితుడిని అరెస్టు చూపుతూ, మాట్లాడుతున్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

హత్యకు కారణం.. వివాహేతర సంబంధమే!

- ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి
- నిందితుడి నుంచి పాస్ పోర్ట్, ఆయుధం, బైక్ స్వాధీనం

వేములవాడ, డిసెంబర్ 21 : తన భార్యతో వివాహేతర సంబంధం నేపథ్యంలోనే ఆవేశానికి లోనైన నూనె మనోహర్, రషీద్ అనే వ్యక్తిని హత్య చేసినట్లు ఏఎస్పీ శేషాద్రి రెడ్డి తెలిపారు. ఈ నెల 18న బుధవారం పట్టణంలో రషీద్‌ను వేటాడి కత్తితో పొడిచి, దారుణంగా హతమార్చిన ఘటనకు.. సంబంధించిన వివరాలను ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి శనివారం వేములవాడ రూరల్ సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పట్టణంలోని సాయిన గర్ ప్రాంతంలో నివాసం ఉండే నూనె మనోహర్ ఉపాధి కోసం కొంతకాలంగా దుబాయిలో ఉంటున్నాడు. ఈ క్రమంలో మనోహర్ భార్యతో అదే ప్రాంతం లో నివాసం ఉంటున్న మహమ్మద్ రషీద్ (35) వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని, ఈ విషయంలో గతంలో భార్యను మందలించినప్పటికీ, ఇరువురి మధ్య గొడవ జరిగినప్పటికీ, భార్య మరో ఇంట్లో నివాసం ఉంటూ కూడా వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తుండడంతో మనోహర్ తీవ్ర ఆగ్రహానికి లోనయ్యాడని తెలిపారు. ఈ క్రమంలో మనోహర్ 45 రోజుల క్రితం దుబాయ్ నుంచి ఇండియాకు వచ్చాడని, భార్య వ్యవహార తీరుతో ఎలాగైనా రషీద్ అడ్డు తొలగించుకోవాలని భావించి ఈ నెల 18న ఉదయం న్యూ అర్బన్ కాలనీ ప్రాంతంలో ఇంట్లో నుంచి బయటకు వచ్చిన రషీద్‌పై కత్తితో పొడిచి చంపాడని ఏఎస్పీ వివరించారు. హత్యానంతరం పరారీలో ఉన్న నిందితుడు మనోహర్‌ను శనివారం మధ్యాహ్నం మల్లారం రోడ్డు ప్రాంతంలో పట్టుకొని, హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు నిందితుడి పాస్‌పోర్టు, ద్విచక్ర వాహనం, సెల్ ఫోను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ మారుతి, పట్టణ ఎస్ఐ రమేశ్ సిబ్బంది ఉన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

వేములవాడ, డిసెంబర్ 21 : ధ్యానంతో మానసిక ఒత్తిడికి దూరమై ప్రశాంతంగా ఉంటామని ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం విక్కుర్తి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో విద్యార్థులకు ధ్యానం యొక్క ఆవశ్యకతను వివరించినట్లు ఆయన తెలిపారు. ప్రపంచానికి యోగా అందించిన ఘనత భారతదేశానిదని, ధ్యానం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని, ధ్యానం సమయ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుతుందని, అలసిపోయినప్పుడు ధ్యానం చేస్తే తక్షణమే శక్తి సమకూరినట్లుగా అనిపిస్తుందని వివరించారు. ధ్యానం ఆరోగ్యాన్ని పెంచడంతో పాటు రోగనిరోధక శక్తిని అనేక రెట్లు పెంచుతుందని, ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం అంటే ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించే సామర్థ్యం ధ్యానానికి ఉందని గుర్తించాలన్నారు. ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, విజయ, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు మంజుల ఉన్నారు.

తప్పు జరిగితే.. తప్పే అందాం

- అంతర్గత విషయాలను బయటకు చెప్పి, అబాసుపాలు కావద్దు
- సహ ఉద్యోగికి అండగా నిలుద్దాం
- త్వరలోనే రాజన్న ఆలయ పూర్తిస్థాయి సంఘ కమిటీ ఎన్నిక
- రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌లో సమావేశమైన ఉద్యోగులు

వేములవాడ, డిసెంబర్ 21 : ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో రాజన్న ఆలయ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్‌లో ఆలయ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. జరిగిన పొరపాట్లను సరిదిద్దుకొని రాజన్న ఆలయాన్ని, ఉద్యోగుల గౌరవాన్ని కాపాడుకునేందుకు తప్పు చేసిన వారిని తప్పే అని చెప్పి అవసరమైతే శాఖా పరమైన చర్య తీసుకోవాలని నిర్ణయించారు. ఏదైనా పొరపాటు జరిగి ఉంటే దానిని బయటకు చెప్పి మన ప్రతిష్టను దిగజార్చుకోకుండా ఇలాంటి తప్పులు మళ్లీ జరగకుండా చూసుకునేందుకు కూడా సంఘం తరపున జాగ్రత్తలు తీసుకొని సదరు ఉద్యోగిపై అండగా నిలవాల్సినవసరం ఉందని, సంఘంలోని నాయకులు అభిప్రాయపడ్డారు. అంతర్ ఆలయాల బదిలీల్లోనూ ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని ఇలాంటి వాటిని కూడా అధికమించేందుకు ఇకపై యూనియన్ బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఎప్పటికప్పుడు సమస్యలను చర్చించుకునేందుకు 15 రోజులకు ఒకసారి సమావేశం నిర్ణయించాలని కూడా తీర్మానించారు. అయితే సంఘంలోని ఉద్యోగులు బదిలీ అయిన నేపథ్యంలో పూర్తిస్థాయి కమిటీని వేయాలని ఇందుకు త్వరలోనే ఒక తేదీని నిర్ణయించి కార్యవర్గాన్ని ఎన్నుకుందామని సమావేశంలో నిర్ణయించారు. ఉద్యోగ బదిలీలు, దీర్ఘకాలికంగా ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని, పదోన్నతి పొందిన వారిని కూడా మాతృ సంస్థలకు బదిలీ చేయాలనే అంశం, పదోన్నతులు, ఆలయంలో జరిగిన పరిణామాలు అన్నింటిపై త్వరలోనే మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, రాష్ట్రస్థాయి అధికారులను కలిసి విన్నవించాలని కూడా సమావేశంలో నిర్ణయానికి వచ్చారు. ఇందుకు పకడ్బందీగా కమిటీని వేసిన తర్వాత అందరిని కలవాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సమావేశంలో రాజన్న ఆలయ ఈఈ రాజేశ్, డీఈలు మహిపాల్ రెడ్డి, రఘునందన్, పర్యవేక్షకులు వరి నర్సయ్య, నర్సింహమూర్తి, తిరుపతి రావు, సంజీవరావు, సుమారు 30 మంది ఉద్యోగులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు చల్మెడ లక్ష్మీనర్సింహరావు పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న చల్మెడ

రుద్రంగి, డిసెంబర్ 21 : మండల కేంద్రంలో పలువురు బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు శనివారం పరామర్శించారు. మండలకేంద్రంలోని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చెర్మన్ కంటెరెడ్డి తండ్రి రాము లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని నాయకులతో కలిసి చల్మెడ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్ నాయకులు గంగం మహేశ్, మాడిశెట్టి ఆనందం, చెప్యాల గణేశ్, కాదాసు లక్ష్మణ్, అంబటి రాములు, గెంటె ప్రశాంత్, ఆకుల గంగాధర్, పెద్దులు, నర్సయ్య పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

వేములవాడ రూరల్, డిసెంబర్ 21 : వేములవాడ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేశ్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో మాట్లాడుతూ నేడు నిర్వహించే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ హాజరవుతారన్నారు. ఉదయం 11 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి వేములవాడ మార్కెట్ వరకు ర్యాలీగా వచ్చి 12 గంటలకు వేములవాడ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహోత్సవం జరుగుతుందన్నారు. వేములవాడ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గ్రామాలతో పాటు సమీప గ్రామాల రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మార్కెట్ పాలకవర్గ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తి రిమాండ్‌కు తరలింపు

తెలంగాణ చౌక్, డిసెంబర్ 21 : ప్రభుత్వ అసైన్డ్ భూమిని అక్రమంగా కబ్జా చేసుకున్న వ్యక్తిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ కృష్ణ శనివారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ మేరకు సిరిసిల్ల మున్సిపల పరిధిలోని సర్దాపూర్ శివారులోగల ప్రభుత్వ అసైన్డ్ భూమిని రెవెన్యూ అధికారులు అయిన శ్యాంప్రసాద్ (ఎమ్మార్వో), రాజిరెడ్డి (ఆర్ఐ), సీనియర్ అసిస్టెంట్‌తో కలిసి వొజ్జల అగ్గిరాములు అనే వ్యక్తి తనమీద, తన కుటుంబ సభ్యులు పేరుమీద పట్టా చేసుకున్న నేపథ్యంలో కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అతడికి సహకరించిన అధికారులను చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మోసం చేసిన వ్యక్తిపై కేసు

బోయినపల్లి, డిసెంబర్ 21 : దుండ్రపల్లి గ్రామానికి చెందిన గుర్రం స్వామిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్ శనివారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుండ్రపల్లికి చెందిన గుర్రం స్వామి తన పేరు మీద, తన తల్లి నర్సమ్మ పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన గుంటి కొమురమ్మకు 1997లో అప్పటి రేటు ప్రకారం.. విక్రయించగా, ఆమె డబ్బులు చెల్లించారు. కానీ, కొన్ని రోజులుగా స్వామి తన భూమిని విక్రయించలేదని, గుంటి కొమురమ్మను ఇబ్బందులు పెడుతున్నాడు. అంతే కాక రిజిస్ట్రేషన్ అయిన భూమిని రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేయించి, బెదిరిస్తున్న గుర్రం స్వామిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్ వెల్లడించారు.

దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగింత

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 21 : తంగళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన ఎడ్మల లక్ష్మారెడ్డి, క్యారం జగత్ ఇంటితాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడిని దొంగను స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. మండల కేంద్రంలోని ఇంద్రానగర్‌కు చెందిన చింతల మహేశ్ ఇంటితాళాలు పగలగొట్టి, ఇంట్లోని ఇనుప పైపులు, ప్లాస్టిక్ డబ్బాలు దొంగలించి, ఆటోలో పారిపోతుండంగా పట్టుకున్నారు. పోలీసులు చేరుకొని, అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

మహిళ ఆత్మహత్యాయత్నం..

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 21: మండలంలోని రాజన్నపేటకు చెందిన ఓ మహిళ ఇల్లు నిర్మాణం చేపడుతుండగా, అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇల్లు కట్టుకోనీయకుండా అడ్డుపడుతూ, వేధింపులకు పాల్పడగా, సదరు మహిళా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజన్నపేటకు చెందిన గడ్డం పద్మ తన స్థలంలో ఇంటి నిర్మాణం చేప ట్టింది. అదే గ్రామానికి చెందిన రెడ్డిమల్ల సత్యనారాయణ అక్కడ తన స్థలం ఉందంటూ ఇబ్బందులకు పాల్పడుతున్నాడు. ఈ క్రమంలో పద్మ కోర్టును ఆశ్రయించగా, ఆమెకు అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో ఇంటి నిర్మాణం చేపట్టే క్రమంలో అతడి తండ్రి ప్రకాశ్, తల్లి సత్తవ్వ పద్మతో గొడవకు దిగారు. మనస్థాపానికిలోనైన పద్మ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా, చికిత్స కోసం ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ఈ మేరకు పద్మ కుమారుడు సాయి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఒకరి ఆత్మహత్య

తెలంగాణ చౌక్, డిసెంబర్ 21 : అనారోగ్యంతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిరిసిల్ల పట్టణంలోని బీవైనగర్‌లో జరిగింది. సీఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. బీవైనగర్‌కు చెందిన నక్క శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడని, కాగా, పని చేయలేని పరిస్థితి, అనారోగ్యంతో తనకు ఉన్న ఇద్దరు బిడ్డల పెండ్లిళ్లు చేయలేని స్థితిలో.. జీవితంపై విరక్తి చెందిన ఆయన ఇంటో ఎవ్వరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అనారోగ్యంతో సెస్ లైన్‌మెన్ మృతి

- 20 ఏళ్లుగా వేములవాడలో అందించిన సేవలు
- నివాళులర్పించిన ఉద్యోగులు

వేములవాడ, డిసెంబర్ 21: వేములవాడ పరిధిలో సెస్ లైన్‌మెన్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆడెపు అశోక్ (55) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మండలంలోని హనుమాజీపేట గ్రామానికి చెందిన అశోక్ గత 20 ఏండ్లుగా వేములవాడ పట్టణంలోనే సెస్ ఉద్యోగిగా సేవలందించారు. కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతూ తీవ్ర అనారోగ్యం చెందగా, చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందగా, స్వగ్రామం హనుమాజీపేటలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. ఉద్యోగి మృతిపై వేములవాడ సెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెస్ ఏఈలు సిద్ధార్థ, రాకేశ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్లు నాగిరెడ్డి, బాబు, లైన్ మెన్‌లు మల్లేశం, లక్ష్మణ్, రమణారెడ్డి, శ్రీకాంత్, మల్లేశం, రాంబాబు, రాజేశ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ముందస్తు జాతీయ గణిత దినోత్సవం

ముస్తాబాద్ : బాలికల పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సిబ్బంది

ముస్తాబాద్, డిసెంబర్ 21 : జాతీయ గణిత దినోత్సవం (డిసెంబర్ 22) సందర్భంగా మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ముందస్తు గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబటి రవీందర్, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు జోత్స్న, జ్యోతి రాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు గణిత ఫార్ములా టెస్ట్, క్విజ్ పోటీలు, గణితం సంబంధించి వివిధ రకాల స్కిట్స్, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీమతి, రాజ్ మహమ్మద్, లక్ష్మణ్, వీరాస్వామి,ఎల్లారెడ్డి, శంకరయ్య గోవర్ధన్, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్ పాల్గొన్నారు.

గంభీరావుపేట, డిసెంబర్ 21 : మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ విద్యాలయం బాలికల పాఠశాలలో గణిత పితామహుడు రామానుజన్ జయంతి నిర్వహించారు. పాఠశాల ఆవరణలో గణిత శాస్త్రంపై విద్యార్థులు రూపొందించిన ఆయా ప్రదర్శనలను హెచ్ఎం పద్మా దేవి పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.

గంభీరావుపేట : బాలికల పాఠశాలలో..

రుద్రంగి, డిసెంబర్ 21 : మండలకేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌తో పాటు పలు పాఠశాలలో ఉపాధ్యాయులు శనివారం ముందస్తు జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి గణితంపై పట్టు సాధిస్తే భవిష్యత్‌లో ఉన్నత విద్య సులభతరం అవుతుందన్నారు. గణితం ప్రతి మనిషికి ఏదో ఒక రకంగా అవసరం ఉంటుంది. శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని గుర్తుజేశారు. గణితంకు సంబంధించిన కొన్ని చిహ్నాల ఆకృతుల్లో విద్యార్థులు కుర్చోని వాటి ప్రత్యేకతను తెలిపారు. అనంతరం విద్యార్థులకు గణిత క్విజ్ నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాంటెండెంట్ ఎలిగేటి నరేశ్, గణిత ఉపాధ్యాయులు రమేశ్, రవి, రాము, వసుంధర, మమత పాల్గొన్నారు.

ఇల్లంతకుంట, డిసెంబర్ 21 : మండల కేంద్రంలోని వానిణీకేతన్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయ